క్లుప్తంగా

పద్మావతి పరామర్శ



సీతమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మాజీ జెడ్పీటీసీ చావ కిరణ్మయి తల్లి అరిబండి సీతమ్మ బుధవారం పట్టణంలో మృతి చెందారు. పీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఆమె మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, మంజునాయక్, ముక్కంటి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

యువ ఉత్సవ్ పోటీలలో విద్యార్థిని ప్రతిభ

కోదాడఅర్బన్ : నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆజాదీకీ అమృత్ మహోత్సవ్- జీ20ల నిర్వహణలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోటీలో ఈ పోటీలలో కోదాడకు చెందిన ఎస్ఆర్ఎస్ కళాశాల విద్యార్థిని పిడమర్తి పావని డ్రాయింగ్ పోటీలలో మూడో బహుమతి సాధించింది. ఈ సందర్భంగా పావనిని కళాశాల చైర్మన్ రాజేష్‌చౌదరి, డైరెక్టర్ మనోహర్, సెక్రటరీ, కరస్పాండెంట్ వై.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో వెంకటరమణ, సాంబశివరావు, నటరాజ్, సైదా పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

చిలుకూరు : ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య కోరారు. బుధవారం మండలంలోని చెన్నారిగూడెంలో హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమతం కొండలు, మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం



13వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జయబాబు, శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ.10 లక్షలు, 8వ వార్డులో రూ.8 లక్షల ఎస్‌డీఈఎఫ్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, సరిత, నాయకులు వీరయ్య, మార్కెండేయ, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, రాములు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

వైస్ చైర్మన్‌పై దుష్ప్రచారం మానుకోవాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌జక్కుల నాగేశ్వరరావుపై దుష్ప్రచారం మానుకోవాలని యాదవ యువకులు అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కౌన్సిలర్‌గా, వైస్ చైర్మన్‌గా ప్రజలకు సేవలు చేసిన వ్యక్తి నాగేశ్వరరావు అని అన్నారు. కార్యక్రమంలో జి.నాగరాజు, జె.అంజి, జె.వెంకటేష్ శ్రీకాంత్, కిరణ్ తదితరుల పాల్గొన్నారు.

నాగేశ్వరరావు మృతి సీపీఐకి తీరని లోటు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణ సీపీఐ కార్యవర్గ సభ్యుడు కుమ్మరికుంట్ల నాగేశ్వరరావు మృతి సీపీఐకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యాల్లవుల రాములు అన్నారు. పట్టణంలో బుధవారం మృతి చెందిన నాగేశ్వరరావు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాయకులు కంబాల శ్రీను, పాలకూరి బాబు, దేవరం మల్లీశ్వరి, జడ శ్రీను, గుండు వెంకటేశ్వర్లు, కారింగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

చిలుకూరు : పట్టదారు పాస్ బుక్ కలిగిన రైతులు రైతు బీమాకు మండలంలోని రైతు వేదిక కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీధర్ బుధవారం తెలిపారు. దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జత చేయాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీ పార్వతీభీమలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి బుధవారం తెలిపారు. ధర్మకర్తగా నియామకానికి ఆసక్తి గలవారు 20 రోజులలోగా సహాయ కమిషనర్ నల్లగొండ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీది దుర్మార్గపు ఆలోచన

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్‌లోని అడ్డరోడ్డులో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



కోదాడరూరల్ : తొగర్రాయిలోని సబ్‌స్టేషన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎంపీపీ కవిత, బీఆర్‌ఎస్ నాయకులు

అనంతగిరి : రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ అవసరం లేదంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి అనంతరం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతులే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఉచిత విద్యుత్ రద్దుకు గాంధీభవన్ కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను రైతాంగం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల నాయకులు బుర్రా పుల్లారెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, వేనేపల్లి వెంకటయ్య, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, మండల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మండల పరిధిలోని కోదాడ – మేళ్లచెరువు ప్రధాన రహదారిపై తొగర్రాయి సబ్‌స్టేషన్ ఎదుట రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. రోడ్డుపై ధర్నా నిర్వహించడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. కార్యక్రమంలో సర్పంచ్‌లు దొంగల లక్ష్మీనారాయణ, సైదా, మండలపు శేషు, సాధినేని అప్పారావు, పొట్టా కిరణ్, శ్రీనివాస్‌యాదవ్, రమేష్, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌వి రైతు వ్యతిరేక విధానాలు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన రైతు వ్యతిరేక వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్‌ఎస్ అధిష్టానం పిలుపు మేరకు హుజూర్‌నగర్‌లో బుధవారం పట్టణ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో స్థానిక అడ్డరోడ్డు వద్ద నిరసన తెలిపారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు, పిచ్చయ్య, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారాంరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ శ్రేణులు దహనం చేశారు. రేవంత్‌రెడ్డి తన మాటలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, కృష్ణ, సీతారాములు, నాగరాజు, వెంకయ్య, శ్రీనివాస్, నరసింహారావు, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : విద్యుత్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం మండలంలోని ఆర్లెగూడెంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండా సైదయ్య, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, డీఎల్‌డీఏ డైరెక్టర్ నర్సయ్య, సర్పంచ్ నాగమణి చినరాములు, ఎంపీటీసీ జయమ్మనాగేశ్వరరావు, అచ్చయ్య, శ్రీనివాస్‌యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : విద్యుత్‌పై రైతులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, కార్యదర్శి బడేటి చంద్రయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, అనంతుల మహేష్‌గౌడ్, గడ్డం మల్లేష్, నారాయణరావు, రామనర్సయ్య, లాల్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కాంగ్రెస్‌ది కపట ప్రేమ

హుజూర్‌నగర్‌రూరల్ : రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమ అని నిరూపితమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని, రోజుకు 8 గంటలు కరెంటు కంటే ఎక్కువ అవసరం లేదని ఒక గంట కరెంటుకు ఎకరం పొలం పారుతుందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా బుధవారం బీఆర్‌ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని కోదాడ- జడ్చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, నాగవేణి, నాయకులు వీరయ్య, మార్కెండేయ, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మఠంపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీపీ పార్వతీ కొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ కొండా నాయక్, గ్రంథాలయ చైర్మన్ బీవీరామారావు, ఎంపీటీసీ సైదమ్మ, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



మునగాలలో..

ప్రధాన రహదారిపై రాస్తారోకో

గరిడేపల్లి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటలు వ్యవసాయ కరెంటు చాలని అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ- జడ్చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, వెంకటరమణారెడ్డి, పార్థసారథి, ఇసాక్, గురువయ్య, జయరాం నాయక్ తదితరులు ఉన్నారు.

రైతాంగంపై కక్షగట్టిన కాంగ్రెస్

పాలకవీడు : రాష్ట్ర రైతాంగంపై కాంగ్రెస్ పార్టీ కక్ష గట్టిందని, రైతులకు 3 గంటల కరెంటు చాలు అంటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలు అందుకు నిదర్శనమని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ రాస్తారోకో



పాలకవీడులో..



నడిగూడెంలో..

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ఆకుపాములలో చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మునగాల : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆకుపాములలో ఎక్‌మోర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించే చర్చి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ధర్మరక్షణ కోసం ఏసుప్రభు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, ఉపసర్పంచ్ కోరుట్ల సైదులు, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు పోలంపల్లి వీరు, గ్రామపెద్దలు వెంకటనారాయణ, రషీద్, రమేష్ రాజు, బాబు, అర్జున్, రాంబాబు, సతీష్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపన



కాల్వపల్లితండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం భవనాల నిర్మాణాలకు బుధవారం స్థానిక సర్పంచ్ మాళోతు సుజాతసక్రునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన సీఎస్‌ఆర్ నిధులతో ఈ భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాళీ వస్రాం నాయక్, వార్డుసభ్యులు పట్లానాయక్, రవీందర్, నాగేందర్, కీమా, హనుమంతు, బాబు, రంగా, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

● ఆర్డీఓ కిషోర్‌కుమార్



మాట్లాడుతున్న ఆర్డీఓ కిషోర్‌కుమార్

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేపట్టాలని ఆర్డీఓ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని రెవెన్యూ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులతో హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గతంలో 79 ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. పోలీస్ అధికారులు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి దానికి అణుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతనంగా బాధ్యతుల చేపట్టిన పోలీస్ అధికారులు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, డీఏఓ ప్రకాష్ రావు, సీఐలు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎన్నికల డీటీ కమలాకర్, తహసీల్దార్‌లు, ఎస్‌ఐలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



కోదాడలో విద్యాసంస్థలను బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కోదాడఅర్బన్ : విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్, పీవైఎల్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలను బంద్ చేయించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు దాటినా ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేదని ఆరోపించారు. టి.నరేష్, చందర్‌రావు, చేపూరి కొండలు, డి.రవి, దాసరి సాయికృష్ణ, అనీల్‌సాయి, కళ్యాణ్, నందు, వేణు, ఉదయ్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యా సంస్థల బంద్ బుధవారం చిలుకూరులో విజయవంతమైంది. జిల్లా పరిషత్ పాఠశాల, కవితా జూనియర్ కళాశాలలను ఏఐఎస్ఎఫ్ నాయకులు బంద్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, నాయకులు నరేష్, రవి, బాబా, అంజి, సాయి, కళ్యాణ్, వేణు, ఉదయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు మూసివేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు శివ మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు తాళ్లూరి త్రినాథ్, అమరోజు శివ, కండ్ల వాసు, జగదీష్, రాఘవేంద్ర, గోపి, చందు, బుచ్చిబాబు, ముస్తఫా పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ పిలుపుతో బుధవారం హుజూర్‌నగర్‌లో బంద్ ప్రశాంతంగా జరిగింది. పీడీఎ స్‌యూ, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం నేరేడుచర్లలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడారు. విద్యార్థి సంఘాల నాయకులు సంతోష్, హర్ష, సాయి, రమేష్ ఉన్నారు.

మఠంపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాఠశాలల బంద్ చేయించారు. పీడీఎస్‌యూ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుగులోతు బాలునాయక్ మాట్లాడారు. పీడీఎస్‌యూ నాయకులు అంజి, కోటేష్, పవన్‌కళ్యాణ్, నాగరాజు విద్యార్థులు ఉన్నారు.

ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు

కోదాడఅర్బన్ : కోదాడ ప్రాంతంలో ఈ నెల 18న జరగనున్న ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్రకు పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు తెలిపారు. బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం బాధ్యులు బొల్లికొండ కోటయ్య, పుప్పాల వీరబాబు, కె. మధుసూదన్‌రెడ్డి, తీగల నరేష్, దొంగరి లింగయ్య, ప్రభాకర్, శ్రీనివాసరావు, కాశీం, అంకులయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కోదాడలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్‌లో సబ్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు


కోదాడఅర్బన్ : వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావులు అన్నారు. టీపీసీసీ పిలుపు మేరకు బుధవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. విద్యుత్ సంస్థల దగ్గర కమీషన్ల కోసమే సీఎం కేసీఆర్ కరెంట్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, కందుల కోటేశ్వరరావు, కర్రి సుబ్బారావు, షాబుద్దీన్, గంధం యాదగిరి, వరప్రసాద్‌రెడ్డి, డేగ శ్రీధర్, శ్రీను, సత్యనారాయణ, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థలను అప్పుల్లో ముంచిన ఘనుడు కేసీఆర్


హుజూర్‌నగర్ : తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను రూ.60 వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు సీఎం కేసీఆర్ అని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ ఆరోపించారు. టీపీసీసీ పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించారని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కస్తాల శ్రవణ్, కోతి సంపత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, నాయకులు యడవల్లి వీరబాబు, జక్కుల మల్లయ్య, జి.రాములు, ఎస్.ఇంద్రారెడ్డి, ఎం.సత్యనారాయణ, బి.గురవయ్య, ఎం.ముక్కంటి, పి.రామ్మూర్తి, సావిత్రి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

మునగాల : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ ఎలియాస్ బోస్, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, అమరబోయిన మట్టయ్య యాదవ్, శంకర్, రషీద్, వెంకట్, గోపి, ఈదారావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల పాలు చేసినందుకు నిరసనగా బుధవారం మండలంలోని దిర్శించర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, నాయకులు పాండునాయక్, పిచ్చిరెడ్డి, సురేష్‌రెడ్డి, ఖాదర్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మనుష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మునగాల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నేరేడుచర్ల : దిర్శించర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

అర్ధనగ్న ప్రదర్శనతో కార్మికుల నిరసన



మేళ్లచెరువులో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

మేళ్లచెరువు : తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, వెంకటేశ్వర్లు, భగవాన్ తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు కామళ్ల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. గోపి, అంజయ్య, నాగరాజు, వీరయ్య, వీరబాబు, లక్ష్మయ్య ఉన్నారు.

కార్మికుల సమ్మెకు పలువురి మద్దతు

మునగాల : మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికుల సమ్మెకు సీతానగరం సర్పంచ్ పుల్లూరి ఉపేందర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం బుధవారం మద్దతు తెలిపారు. జీపీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బందారు గుర్వమ్మ, వెంకటేశ్వర్లు, ఎం.వెంకన్న, పి.నర్సయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : పంచాయతీ కార్మికులు చేసున్న సమ్మెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందిరి నాగిరెడ్డి మద్దతు తెలిపారు. జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, కార్మికులు వెంకటేశ్వర్లు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వంటావార్పు

హుజూర్‌నగర్‌రూరల్ : మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది బుధవారం వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు హసన్‌మియా, కొండలు, రత్నం, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. వంటావార్పు నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, టీడీపీ మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, సీతయ్య, వెంకన్న, కార్మికులు నాగరాజు, మధుసూదన్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఎంపీడీఓ కార్యాలయం నుంచి బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్, జీపీ కార్మికుల సంఘ మండల నాయకులు హసాన్ మియా, కె.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులను మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం



ఎస్సీ కార్పొరేషన్ నుంచి పంపిన లేఖను చూపుతున్న రాపోలు నవీన్‌కుమార్

నేరేడుచర్ల : బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితులను మభ్యపెడుతూ మోసం చేస్తోందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వైకుంఠాపురంలో గల దళిత కాలనీలో వనపట్ల శోభకు రెండేళ్ల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ మంజూరు అయినా బ్యాంకు ఖాతాలో నేటివరకు డబ్బులు జమ చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, మండల అధ్యక్షులు నాగార్జున, వెంకటేశ్వర్లు, మధు ఉన్నారు.

ఓజో ఫౌండేషన్ చేయూత

పాలకవీడు : మండలంలోని సజ్జాపురంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన భీమన సైదులు కుటుంబానికి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు రూ.5వేల ఆర్థికసాయాన్ని బుధవారం ఆ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ద్వారా అందజేశారు. ఓజో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.